RNI TELTEL2024/89323

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

**వైభవంగా జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం.. తెలుగు చిత్రాలకు 9 అవార్డులు**

2

నిజామాబాద్ | సెప్టెంబర్ 23 బుధవారం 2026 | సంపుటి : 3 | సంచిక : 229 | పేజీలు : 8 | వెల రూ. 6.00/- | ఎడిటర్ : రాచమల్లు మాధవి

Nizamabad | WEDNESDAY SEPTEMBER 23 2026 | VOL:3 | ISSUE: 229 | PAGES:8 | Rs. 6:00 | EDITOR: Rachamallu Madhavi

# ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, అత్యాచారాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది: రేవంత్ రెడ్డి

**ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలపై రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష**

**ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం దళితులకు కేటాయిస్తున్నట్టు రేవంత్ వెల్లడి**

**విద్యా వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని వ్యాఖ్య**



తెలంగాణ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలు, సంక్షేమ పథకాల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, తమ ప్రభుత్వం దళితులు, ఆదివాసీలు, గిరిజనుల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల పట్టాలు అందించిన ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే తమ ప్రజా పాలన కొనసాగుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో 31 శాతం దళితులకు, 17 శాతం ఎస్టీలకు మంజూరు చేసి సంక్షేమంలో పెద్దపీట వేశామని వెల్లడించారు. అట్టడుగు వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న పలు విప్లవాత్మక చర్యలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఉదయం పూట పౌష్టికాహార బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, అలాగే 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనాన్ని చేరవేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులు, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. బాధితులకు అందాల్సిన నష్టపరిహార నిధులను బడ్జెట్ అడ్డంకులు లేకుండా నేరుగా 'గ్రీన్ ఛానెల్' ద్వారా తక్షణమే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యా వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని, అందుకే పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని, రాజకీయాలకు అతీతంగా ఈ వర్గాల పురోగతికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఆసియా క్రీడల్లో భారత మహిళల స్వర్ణ సంబరం!

**శ్రీలంకపై 147 పరుగుల ఘన విజయం.. వరుసగా రెండోసారి బంగారు పతకం**

**స్మృతి మంధాన మెరుపు ఇన్నింగ్స్.. బౌలర్ల సమష్టి ప్రదర్శనతో ప్రత్యర్థికి చుక్కలు**

**చారిత్రక విజయంపై ప్రధాని మోదీ అభినందనలు.. దేశానికి గర్వకారణమన్న ప్రశంసలు**

నాగోయా, సెప్టెంబర్ 22: ఆసియా క్రీడలు-2026లో భారత మహిళల క్రికెట్ జట్టు సత్తా చాటింది. శ్రీలంకతో జరిగిన ఫైనల్‌లో 147 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో

(మిగతా 2వ పేజీలో..)



## భారీ వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్: రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హైడ్రా, పోలీస్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోడ్లు, ప్రధాన జంక్షన్లలో నీరు నిలవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.



## గణపయ్యకు నైవేద్యం.. భక్తులకు అన్నప్రసాదం

**సత్తుపల్లిలో మహాగణపతి సన్నిధిలో మంత్రి పొంగులేటి సేవాభక్తి**

**ఖమ్మం ప్రతినిధి,**



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సత్తుపల్లిలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. పట్టణంలోని శ్రీ మహాగణపతి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆలయ నిర్వాహకులు, భక్తులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య గణనాథుడికి నైవేద్యం సమర్పించి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదం గణపతి మాలధారణ చేసిన భక్తులకు మంత్రి పొంగులేటి స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. భక్తులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. మంత్రి స్వయంగా అన్నప్రసాదం వడ్డించడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని మంత్రి పేర్కొన్నారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కుటుంబాల్లో ఆనందం, ప్రశాంతత నెలకొనాలని గణనాథుడిని ప్రార్థించారు.

(మిగతా 2వ పేజీలో..)

## కామరాజర్ పేరుతో అల్పాహార పథకం.. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సీఎం విజయ్

**తమిళనాడులో 8వ తరగతి వరకు విస్తరించిన ఉచిత అల్పాహార పథకం**

**'పెరుంతలైవర్ కామరాజర్ బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్'గా పేరు మార్పు**

**అదనంగా 15.3 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం**

**పథకం మొత్తం బడ్జెట్‌ను సుమారు రూ. 724 కోట్లకు పెంచిన ప్రభుత్వం**

**చెన్నైలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం విజయ్**



(మిగతా 2వ పేజీలో..)

## చిన్న పిల్లల మరణాలకు సీఎం రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలి : కేటీఆర్

అదిలాబాద్ జిల్లా రిమ్స్ హాస్పిటల్‌లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దుర్ఘటనలో ఇంకా 23 మంది పసిపిల్లలు గాయపడిన నేపథ్యంలో వెంటనే మెరుగైన చికిత్స అందించి వారి ప్రాణాలు

(మిగతా 2వ పేజీలో..)



## నిమ్స్ వైద్యుడి నివాసంలో ఏసీబీ సోదాలు.. రూ. 80 కోట్లకు పైగా ఆస్తుల గుర్తింపు

**నిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్‌పై ఏసీబీ దాడులు**

**రూ.80 కోట్లకు పైగా విలువైన ఆస్తులను గుర్తించిన అధికారులు**

**హైదరాబాద్, విశాఖ, ఇతర ప్రాంతాల్లో ఫ్లాట్లు, ప్లాట్లు, బంగారం**

**బ్యాంకుల్లో రూ.41 లక్షల నగదు, ప్రైవేటు సంస్థల్లో రూ.35 లక్షల పెట్టుబడులు**

**20 ఏళ్లుగా నిమ్స్‌లో పనిచేస్తున్న లక్ష్మీభాస్కర్‌పై గతంలోనూ ఆరోపణలు**

హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నిమ్స్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ నివాసంలో భారీగా ఆస్తులు వెలుగుచూశాయి. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం ఏకకాలంలో ఆయన నివాసం, కార్యాలయంతో పాటు మరో ఏడు ప్రాంతాల్లో



సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ .80 కోట్లకు పైగా విలువైన స్థిర, చరాస్తులను గుర్తించడంతో అధికారులు విస్తుపోయారు.ఏసీబీ గుర్తించిన ఆస్తుల వివరాల ప్రకారం,

(మిగతా 2వ పేజీలో..)

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# రాజకీయ బలం.. గ్రామాల్లోనే పునాది!

రాజకీయాల్లో కొత్త పార్టీకి ఆవిర్భావం ఎంత ముఖ్యమో.. దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం అంతకంటే పెద్ద సవాలు. నాయకుడి వ్యక్తిగత ఇమేజ్, భారీ సభలు, అనుచరుల హడావుడి కొంతకాలం రాజకీయ ఉత్సాహాన్ని కలిగించవచ్చు. కానీ దీర్ఘకాల రాజకీయ ప్రయాణానికి మాత్రం గ్రామస్థాయి నుంచి నిర్మించుకున్న బలమైన సంస్థాగత వ్యవస్థే కీలకం. అందుకే కొత్త రాజకీయ శక్తులు ముందుగా తమకు బలమైన ప్రాంతాల్లో పట్టు సాధించి, ఆ తర్వాత క్రమంగా ఇతర నియోజకవర్గాలకు విస్తరించే వ్యూహాన్ని అనుసరిస్తుంటాయి.ఒక పార్టీకి నిజమైన బలం నాయకుల చేరికల సంఖ్యతో నిర్ణయించబడదు. గ్రామాల్లో ఎంతమంది కార్యకర్తలు ఉన్నారు? ప్రజల సమస్యలపై ఎవరు స్పందిస్తున్నారు? స్థానికంగా పార్టీకి ప్రజలతో ఎలాంటి సంబంధం ఉంది? అనే అంశాలే అసలు కొలమానం. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల మధ్యకు వెళ్లే రాజకీయాల కంటే.. నిత్యం ప్రజలతో మమేకమై పనిచేసే రాజకీయాలకే విశ్వసనీయత లభిస్తుంది.

మహిళలకు అవకాశాలు.. యువతకు ప్రాధాన్యం

రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం అవసరం. మహిళలకు పదవులు కేటాయించడం మాత్రమే కాకుండా నిర్ణయాలు తీసుకునే స్థాయిలో వారికి అవకాశం కల్పించాలి. ముఖ్యంగా యువ మహిళలను గ్రామస్థాయి నుంచి రాజకీయాల్లోకి తీసుకురావడం ద్వారా కొత్త తరానికి నాయకత్వ అవకాశాలు లభిస్తాయి.అలాగే యువతను కేవలం ఎన్నికల ప్రచారానికి పరిమితం చేయకుండా పార్టీ విధానాల రూపకల్పనలోనూ భాగస్వాములను చేయాలి. ఉద్యోగాలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, పట్టణ సమస్యలు వంటి అంశాలపై యువతకు స్పష్టమైన రాజకీయ వేదిక అవసరం.

చేరికల కంటే ప్రజా సమస్యలే ముఖ్యం

ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి నాయకులు మారడం రాజకీయాల్లో సహజమే. అయితే ప్రతి చేరికను రాజకీయ విజయంగా భావించడం సరైనది కాదు. చేరిన నాయకుడు ప్రజల్లో ఎంత ప్రభావం చూపగలడు? అతని వెంట నిజంగా ఎంతమంది కార్యకర్తలు ఉన్నారు? అనే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజల సమస్యలను పక్కనపెట్టి కేవలం ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు చేయడం ద్వారా దీర్ఘకాల రాజకీయ బలం సాధ్యం కాదు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన విధానాలను ప్రకటించాలి. ప్రజలకు ప్రత్యామ్నాయ కార్యాచరణ చూపించగలిగినప్పుడే కొత్త రాజకీయ శక్తికి ప్రత్యేక గుర్తింపు వస్తుంది. అధికార పార్టీలకు ఆత్మపరిశీలన అవసరంకొత్త రాజకీయ శక్తులు బలపడుతున్నాయంటే అధికార పార్టీలకు కూడా అది ఒక సంకేతం. ప్రజల్లో అసంతృప్తికి కారణాలేమిటి? కార్యకర్తల్లో అసంతృప్తి ఎందుకు ఏర్పడుతోంది? స్థానిక నాయకత్వం ప్రజలకు అందుబాటులో ఉందా? ప్రభుత్వ పథకాల అమలులో లోపాలున్నాయా? వంటి అంశాలను అధికార పార్టీలు పరిశీలించాలి. ప్రజలతో సంబంధం తగ్గినప్పుడు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులకు అవకాశం ఏర్పడుతుంది. అందుకే అధికారంలో ఉన్న పార్టీలు కూడా ప్రజల్లో నిరంతరం ఉండాలి. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల వ్యక్తిగత, స్థానిక సమస్యలకు స్పందించే వ్యవస్థను బలోపేతం చేయాలి. తీర్పు ప్రజలదే సభలకు వచ్చే జనసందోహం, నాయకుల చేరికలు, సోషల్ మీడియా ప్రచారం, రాజకీయ వ్యూహాలు.. ఇవన్నీ ఎన్నికల వాతావరణాన్ని ప్రభావితం చేసే అంశాలే. కానీ ఒక పార్టీకి ఎంత ప్రజాదరణ ఉందో తుది నిర్ణయం మాత్రం ప్రజలదే.అందుకే రాజకీయ పార్టీలు వ్యక్తిగత విమర్శలు, ఆరోపణల కంటే ప్రజా సమస్యలు--విధానాలు--అభివృద్ధి చుట్టూ రాజకీయ పోటీని కొనసాగించాలి. గ్రామాల్లో పట్టు సాధించడం, కార్యకర్తలను గౌరవించడం, మహిళలు--యువతకు అవకాశాలు కల్పించడం, ప్రజల మధ్య నిరంతరం ఉండడం ద్వారానే రాజకీయ బలం పటిష్ఠమవుతుంది.జెండా ఎగరేయడం కంటే.. ఆ జెండా కింద ప్రజలు నిలబడేలా విశ్వాసాన్ని సంపాదించడమే అసలైన రాజకీయ విజయం.

# నిమ్స్ వైద్యుడి నివాసంలో ఏసీబీ సోదాలు.. రూ. 80 కోట్లకు పైగా ఆస్తుల గుర్తింపు

మొదటి పేజీ తరువాయి)

కూకట్‌పల్లిలో రెండు విలాసవంతమైన ఫ్లాట్లు, మణికొండ, పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో మరో ఐదు ఫ్లాట్లు ఉన్నాయి. వీటితో పాటు యాదాద్రి, నందిగామ, శామీర్‌పేటలో నాలుగు ఓపెన్ ప్లాట్లు, విశాఖపట్నంలో 800 గజాల స్థలం ఉన్నట్లు తేలింది. అలాగే, వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ. 41 లక్షల నగదు, పోస్టాఫీసు ఖాతాల్లో రూ. 12 లక్షల డిపాజిట్లు, ఒక ప్రైవేటు సంస్థలో రూ. 35 లక్షల పెట్టుబడులు ఉన్నట్లు అధికారులు కనుగొన్నారు. వీటితో పాటు 517 గ్రాముల బంగారం, మూడు కార్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్ లక్ష్మీభాస్కర్ గత 20 ఏళ్లుగా నిమ్స్‌లో పనిచేస్తుండగా, గత ఐదేళ్లుగా డిప్యూటీ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయనపై గతంలోనూ పలు ఆరోపణలు వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఏసీబీ అధికారులు లభ్యమైన ఆస్తుల పూర్తి విలువను అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు.

# కామరాజర్ పేరుతో అల్పాహార పథకం.. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సీఎం విజయ్

మొదటి పేజీ తరువాయి)

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న ఉచిత అల్పాహార పథకాన్ని మరింత విస్తరిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు 1 నుంచి 5వ తరగతి వరకు అమలవుతున్న ఈ పథకాన్ని మంగళవారం నుంచి 6, 7, 8 తరగతుల విద్యార్థులకు కూడా వర్తింపజేశారు. ఈ సందర్భంగా పథకం పేరును 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం' నుంచి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, విద్యా సంస్కరణల ప్రదాత అయిన 'పెరుంతలైవర్ కామరాజర్ అల్పాహార పథకం'గా మారుస్తున్నట్లు ప్రకటించారు.చెన్నైలోని తిరువాన్మియూర్‌లో ఉన్న ఓ ప్రభుత్వ పాఠశాలలో సీఎం విజయ్ ఈ విస్తరణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా విద్యార్థులకు అల్పాహారం వడ్డించి, వారితో కలిసి కూర్చొని భోజనం చేశారు. ఈ విస్తరణ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15,454 ప్రభుత్వ, ప్రభుత్వ-ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 15.3 లక్షల మంది విద్యార్థులు అదనంగా లబ్ధి పొందనున్నారు. ఈ పథకం కింద మొత్తం ప్రయోజనం పొందేవారి సంఖ్య 34.64 లక్షలకు చేరనుంది.పథకం విస్తరణ కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం అదనంగా రూ. 217.63 కోట్లను కేటాయించింది. దీంతో ఈ పథకం మొత్తం వార్షిక బడ్జెట్ సుమారు రూ. 724 కోట్లకు పెరిగింది. వాస్తవానికి ఈ అల్పాహార పథకాన్ని 2022లో గత డీఎంకే ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న ఎం.కె. స్టాలిన్ ప్రాథమిక తరగతుల కోసం ప్రారంభించారు. ఇప్పుడు విజయ్ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించడమే కాకుండా, దాని పరిధిని పెంచి దివంగత నేత కామరాజర్ పేరు పెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలు ప్రారంభమైనప్పటికీ, కొన్ని జిల్లాల్లో ఉపఎన్నికల కారణంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అక్కడ తాత్కాలికంగా వాయిదా వేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి ఆద్యుడిగా పేరుగాంచిన కామరాజర్ పేరును ఈ పథకానికి పెట్టడం ద్వారా ఆయన వారసత్వాన్ని గౌరవించినట్లయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# గణపయ్యకు నైవేద్యం.. భక్తులకు అన్నప్రసాదం

మొదటి పేజీ తరువాయి)

భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు

సత్తుపల్లిలోని వివిధ ప్రాంతాల్లో వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలు, అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆసియా క్రీడల్లో భారత మహిళల స్వర్ణ సంబరం!

మొదటి పేజీ తరువాయి)

ఆసియా క్రీడల్లో మహిళల క్రికెట్‌లో భారత్ వరుసగా రెండోసారి స్వర్ణాన్ని సాధించింది. టోర్నీ ఆరంభం నుంచి నిలకడైన ప్రదర్శన కనబరిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు ఫైనల్‌లోనూ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ భారీ స్కోరు సాధించగా.. అనంతరం బౌలర్లు శ్రీలంక బ్యాటర్లను కట్టడి చేశారు. స్మృతి మంధాన 79 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడగా, బౌలింగ్‌లోనూ భారత జట్టు సమష్టిగా రాణించి ఘన విజయాన్ని అందుకుంది.

స్వర్ణంతో భారత్ ఖాతా ప్రారంభం

ఆసియా క్రీడల్లో భారత పతకాల వేటలో మహిళల క్రికెట్ జట్టు స్వర్ణంతో ప్రత్యేక ముద్ర వేసింది. గత ఆసియా క్రీడల్లోనూ స్వర్ణం సాధించిన భారత జట్టు.. ఈసారి కూడా అదే ఆధిపత్యాన్ని కొనసాగించింది. శ్రీలంకపై 147 పరుగుల తేడాతో విజయం సాధించడం ఫైనల్‌లో భారత జట్టు ప్రదర్శించిన ఆధిపత్యానికి నిదర్శనంగా నిలిచింది.భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శ్రీలంక బ్యాటర్లపై భారత బౌలర్లు ఒత్తిడి పెంచారు. కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేశారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సమన్వయంతో ఆడిన భారత్ చివరకు ఘన విజయాన్ని అందుకుంది.

మహిళా క్రికెట్‌కు మరో మైలురాయి

భారత మహిళల క్రికెట్ జట్టు ఇటీవలి కాలంలో అంతర్జాతీయ వేదికలపై వరుస విజయాలతో తన స్థాయిని చాటుతోంది. ఆసియా క్రీడల్లో రెండోసారి స్వర్ణాన్ని సాధించడం ఆ జట్టు స్థిరమైన ప్రదర్శనకు మరో ఉదాహరణగా నిలిచింది. ఈ విజయం దేశవ్యాప్తంగా మహిళా క్రికెట్‌పై మరింత ఆసక్తిని పెంచడంతో పాటు యువ క్రీడాకారిణులకు ప్రేరణగా నిలిచే అవకాశం ఉంది.ముఖ్యంగా బహుళ క్రీడల వేదికపై క్రికెట్ ద్వారా దేశానికి స్వర్ణ పతకం అందించడం జట్టు సభ్యుల ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచనుంది. ఆసియా క్రీడల్లోని ఈ విజయాన్ని 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు మహిళల క్రికెట్ అరంగేట్రం నేపథ్యంలో కూడా కీలక అనుభవంగా చూస్తున్నారు.

ప్రధాని మోదీ అభినందనలు

భారత మహిళల క్రికెట్ జట్టు విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. జట్టు ప్రదర్శన దేశానికి గర్వకారణమని పేర్కొంటూ క్రీడాకారిణుల ప్రతిభ, సమష్టి కృషిని ప్రశంసించారు. ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ప్రధాని ఇప్పటికే శుభాకాంక్షలు తెలిపారు.మహిళా క్రికెట్ జట్టు విజయం దేశంలోని యువతకు, ముఖ్యంగా క్రీడల్లో రాణించాలనుకునే బాలికలకు స్ఫూర్తినిచ్చే అంశంగా నిలిచింది. ప్రతిభకు సరైన శిక్షణ, మౌలిక వసతులు, అవకాశాలు లభిస్తే అంతర్జాతీయ స్థాయిలో భారత మహిళా క్రీడాకారిణులు మరిన్ని విజయాలు సాధించగలరనే విషయాన్ని ఈ విజయం మరోసారి చాటింది. ఆసియా క్రీడల వేదికపై భారత మహిళల బ్యాట్--బాల్ సత్తా మరోసారి మార్మోగింది. స్వర్ణ పతకంతో దేశానికి గర్వకారణంగా నిలిచిన మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి

# చిన్న పిల్లల మరణాలకు సీఎం రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలి : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి)

కాపాడాలన్నారు. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగి, అభంశుభం తెలియని పిల్లలు అన్యాయంగా బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేసిన సీఎం రేవంత్ రెడ్డే ఈ సంఘటనకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. రిమ్స్ హాస్పిటల్‌లో నెలకొన్న దుస్థితులపై అనేకసార్లు బీఆర్ఎస్ జిల్లా నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించినా మొద్దునిద్ర పోయిన రేవంత్ సర్కారులో కనీస చలనం కనిపించలేదు. అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా లోపించడం, కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందన్నారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ దవాఖానల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో తనిఖీ చేయించి ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రేవంత్ సర్కారు చేతకానితనం వల్ల తమ పసిపిల్లలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# వైభవంగా జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం.. తెలుగు చిత్రాలకు 9 అవార్డులు

ఇంటర్నెట్ డెస్క్: ప్రతిష్ఠాత్మకమైన 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం గుజరాత్‌లో వైభవంగా జరిగింది. రాష్ట్రంలోని స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుజరాత్‌లో అవార్డు ప్రదానోత్సవం జరగడం ఇదే తొలిసారి. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పలువురు సినీకళాకారులు పురస్కారాలు అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి, బాలీవుడు నటుడు కార్తిక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు. చందూ ఛాపియన్ చిత్రానికి కార్తిక్ ఆర్యన్‌ను, భ్రమయుగం చిత్రానికి మమ్ముట్టిని ఈ అవార్డు వరించింది. కల్కి 2898 ఏడీ ప్రజాదరణ పొందిన ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఉత్తమ చిత్రంగా ఆర్టికల్ 370 నిలిచింది. ఆ చిత్రంలో నటించిన యామీ గౌతమ్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. అమరన్ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా రాజ్‌కుమార్ పెరియసామి అవార్డును అందుకున్నారు. ఈసారి తెలుగు సినిమాలు కూడా సత్తా చాటాయి. 'కల్కి 2898'తో పాటు 'కమిటీ కుర్రోళ్లు', '35.. చిన్న కథ కాదు', 'పుష్క-2', 'లక్కీ భాస్కర్' సహా పలు చిత్రాలు వివిధ విభాగాల్లో మొత్తం 9 అవార్డులను సొంతం చేసుకున్నాయి.



చలనచిత్ర అవార్డుల ప్రదాన కార్యక్రమం సాధారణంగా ఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న విషయం తెలిసిందే. 1954 నుంచి ఈ వేదికగానే అవార్డు ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 1971లో ఓసారి మాత్రమే చెన్నైలో

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి.





**మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**

గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు.మెదక్ పట్టణంలోని అజంపూరలోని సూర్య గణేష్ మండలి, వెంకటేశ్వర కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు.అనంతరం గణేష్ మండలి సభ్యులు పద్మదేవేందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, న్యాయవాది జీవన్‌రావు, కౌన్సిలర్లు దీపక్ కుమార్, జుబెర్ అహ్మద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా. నరేందర్,నాయకులు గడ్డమీద కృష్ణ గౌడ్,లింగారెడ్డి,మాయ మల్లేశం, కిష్టయ్య,సాయి,గణేష్ మండలి సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 'యాలాలో.. యాలాలో.. డీజేలు మనకొద్దురో..' పోలీసుల పాట అదరహో!








**డీజేల భారీ శబ్దంతో ప్రజలకు కలిగే ఇబ్బందులపై అవగాహన.. తెలంగాణ పోలీసుల వినూత్న ప్రయత్నం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (జనసంఘర్షణ):**

డీజేల భారీ శబ్దాలతో ప్రజలకు కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాధారణ ప్రచారానికి భిన్నంగా పాట రూపంలో సందేశాన్ని అందిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేశారు.'ఇరుముడి'లోని 'యాలాలో.. యాలాలో..' పాట శైలిని అనుసరిస్తూ 'యాలాలో.. యాలాలో.. డీజేలు మనకొద్దురో..' అంటూ రూపొందించిన అవగాహన పాట ఆకట్టుకుంటోంది. డీజేల నుంచి వెలువడే అధిక శబ్దం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థులు తదితరులకు కలిగే ఇబ్బందులను పాట ద్వారా వివరించేలా రూపొందించారు.

పాటతో అవగాహన

డీజేల వినియోగం విషయంలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఈ పాట ద్వారా పోలీసులు తెలియజేస్తున్నారు. పండుగలు, ఊరేగింపులు, ఇతర వేడుకల సందర్భంగా అధిక శబ్దంతో డీజేలు వినియోగించడం వల్ల చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

రాంగోపాల్‌పేట సీఐ ఆధ్వర్యంలో..

హైదరాబాద్ రాంగోపాల్‌పేట సీఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ అవగాహన పాటను రూపొందించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా, వినూత్నంగా సందేశాన్ని చేరవేయాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేపట్టినట్లు పేర్కొన్నారు. పోలీసుల పాట సోషల్ మీడియాలోనూ ఆకట్టుకుంటోంది.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజా,కార్మిక సమస్యలు పరిష్కరించాలి.

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**

రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల,ప్రజా సమస్యలను పరిష్కరించాలని,రైతులకు విద్యుత్ సరఫరా కోతలను ఆపాలనీ,వ్యవసాయానికి సరిపడ విద్యుత్ సరఫరా రైతులకు అందించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళ వారం మెదక్ కేవల్ కిషన్ భవనంలో పార్టీ జిల్లా విస్తృత సమావేశం ఏ మల్లేశం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు హాజరై ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయడం లేదని,క్రింది స్థాయిలో కార్మికులే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే స్కీమ్ వర్కర్లు,గ్రామ పంచాయతీకార్మికులు,ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు,మున్సిపల్ కార్మికులు,వీరితో పాటు పరిశ్రమలలో పని చేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆయన అన్నారు.ఎన్నికలకంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తానని,పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు.రైతులు వ్యవసాయ పొలాలలో పంటలు పండించడానికి విద్యుత్ సరిపడ అందించడం లేదు.రాత్రిపూట కరెంటు కట్ చేయడం వలన పంటలకు సరిపడ నీరు అందడం లేదన్నారు.దీంతో సాగునీరు సరిపోక పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు.రాష్ట్రం లో ఎల్ నినోవా ప్రభావం తో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి.ప్రకృతి వైపరీత్యాల వలన సరిపడ వర్షాలు లేక పంటలు దెబ్బతినడం,సరిపడ పంటలు సాగు చేసే అవకాశం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లో ప్రజలు,కార్మికులు,రైతులు ఒక వైపు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటే రాష్ట్ర ప్రభుత్వం సమస్యలుపరిష్కరించరించకుండా అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాట్లాడాల్సిన వేదిక పై పార్టీ ల మధ్య నాయకులు రాజకీయ కొట్లాటలు జరపడం,ప్రజా,కార్మిక , రైతు సమస్యలు,వర్షాభావ సమస్యలు పక్కదోవ పడుతున్నాయన్నారు.పెరిగిన పెట్రోల్,డీజిల్ ,గ్యాస్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని,ఇది సామాన్య ప్రజల జీవితాల పై ప్రత్యక్షంగా భారం పడుతుందని ఆయన అన్నారు.ఆసరా పెన్షన్ పథకం అమలు లో వికలాంగులకు అన్ని వింగులకు పెన్షన్ పథకం అమలు చేయడం లేదు.బీడీ కార్మికుల కు,వృద్ధాప్య పింఛన్లకు అప్లై చేసుకోవడానికి అవకాశం కల్పించడం లేదని ఆయన మండిపడ్డారు.ఎల్ నినోవా ప్రభావం నివారణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు అడివయ్య,జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ, కార్యదర్శి వర్గ సభ్యులుకె.మల్లేశం,బా,మంహేందర్,బసవరాజు,జిల్లా కమిటీ సభ్యులు గౌరీ, డీ మల్లేశం,నాయకులు బాబు,రేవంత్,బాగయ్య, అబ్బీ, లక్ష్మి నర్సయ్య,నరేంద్ర, దుర్గ,కవిత, తదితరులు పాల్గొన్నారు.




## కారేగం హైస్కూల్లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన గ్రామ సర్పంచ్

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ నరహరి సునీల్**

**కారేగం/సెప్టెంబర్ 22/(జన సంఘర్షణ)**



కారేగం: కారేగం హైస్కూల్లో గ్రామ సర్పంచ్ నరహరి సునీల్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేస్తూ వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారితో సన్నిహితంగా మెలిగారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం కూచన్ పల్లి గ్రామానికి చెందిన ఎరుకల ఎంకమ్మ అనారోగ్య కారణంతో మరణించారు.వారి కుటుంబ పరిస్థితిని గమనించి ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు,లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ గారికి తెలియజేయగా వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేర్ మహేందర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ దేవగౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం టౌన్ అధ్యక్షుడు రవి,యాదగౌడ్, లక్ష్మణ్ ,సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**37 మందికి కంటి పరీక్షలు.. 22 మంది ఆపరేషన్లకు బోధన్ లయన్స్ ఆసుపత్రికి రిఫర్**




**బీర్కూర్, సెప్టెంబర్ 22:**

బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రెగ్యులర్ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 37 మంది పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 22 మందిని కంటి ఆపరేషన్ల కోసం బోధన్ లయన్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.కంటి వైద్య సహాయకులు రంజిత్ కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్లు అవసరమైన వారిని బోధన్ లయన్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేత్రి కిరణ్, లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, లయన్ సభ్యులు మేరు భరత్, సతీష్ యాదవ్తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు.

**పలు సమస్యలపై మంత్రితో చర్చించి ఆయనకు కండువా కప్పి సన్మానించారు.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గము,వర్గల్ మండలము ముదిరాజు మహాసభ మండల అధ్యక్షుడు శ్రీ రామ్ నర్సింలు ముదిరాజ్, వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి వర్గల్ మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యల పరిష్కారానికై,ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్ గారితో కలిసి తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక ,పాడి పరిశ్రమ అభివృద్ధి,మత్స్య శాఖ, క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజుని హైదరాబాదులోని వారి నివాసంలో కలవడం జరిగింది. కొన్ని సమస్యలను పరిష్కరించిన మంత్రి,మిగతా సమస్యల పరిష్కారం కోసం హామీ ఇవ్వడం జరిగింది.మంత్రి గారిని కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ తెలంగాణ ముదిరాజ్ సంఘాల జే,ఏ,సీ చైర్మన్ డాక్టర్ వినోద్ కుమార్, మెదక్ జిల్లా అధ్యక్షుడు లయన్ కింగ్ పుట్టి రాజు ముదిరాజ్, జనగాం కాంటెస్ట్ ఎమ్మెల్యే బీమా లక్ష్మణ్ ముదిరాజ్, మజీద్ పల్లి సర్పంచ్ చెన్నయ్య ముదిరాజ్, తునికి మక్త సర్పంచ్ పసుల స్వామి ముదిరాజ్,చౌదర్పల్లి సర్పంచ్ లింగ రవి ముదిరాజ్, తదితరులు.మంత్రిగారిని కలిసి మంత్రి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పురాతన స్కూల్ భవనాన్ని తొలగించిన గ్రామ సర్పంచ్ బక్కయ్య యాదగిరి.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట అప్పర్ ప్రైమరీ స్కూల్ లో గల పురాతన స్కూల్ భవనం 1980 సంవత్సరంలో నిర్మించిందని అక్కన్నపేట గ్రామ సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా కూలే దశలో ఉన్న పురాతన పాఠశాల భవనాలను తొలగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ భవనం వెంటనే తీసివేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అక్కన్నపేట పాఠశాలలను తనిఖీ చేసినప్పుడు ప్రత్యేకంగా కూలీ దశలో ఉన్న పాఠశాలను వెంటనే తొలగించాలని ప్రభుత్వం ఆదేశించిన ఎందుకు తొలగించలేదని సర్పంచ్ యాదగిరిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాత స్కూల్ భవనాన్ని వెంటనే జెసిబి, ట్రాక్టర్ సహాయంతో తొలగించడం జరిగింది.దీంతో అక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, స్కూల్ సిబ్బంది ఉన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక

# రామాయంపేటను తిరిగి నియోజకవర్గం కేంద్రంగా ఏర్పాటు చేయాలి.

**మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు గంగారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.**



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**

గతంలో రామయంపేట నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్న సమయంలో డెలిమిటేషన్లో రద్దు అయిన సంగతి అందరికీ తెలిసిన విషయమే మళ్లీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం డైలీమిటేషన్ ప్రక్రియను మొదలు పెడుతున్న సందర్భంగా రద్దయిన రామాయంపేటను మళ్ళీ పునరుద్ధరణ చేయాలని కోరుతున్నాము.మా కోరిక గొంతెమ్మ కోరిక కాదు.కాబట్టి రామాయంపేట,చిన్న శంకరంపేట, నిజాంపేట, నార్సింగి,చేగుంట, మండలాలను కలిపి రామాయంపేట నియోజకవర్గ కేంద్రంగా ఇవ్వాలని కోరుతున్నాము.1952 నుండి 2009 వరకు కొనసాగిన రామాయంపేటను మధ్యలో తీసేయడం రామయంపేటకు తీరని నష్టం జరిగిందని కనీసం ఇప్పుడైనా రామాయంపేట ను అభివృద్ధి కేంద్రంగా చేయాలంటే రామాయంపేట నియోజకవర్గం ఏర్పడాలి అందుకు అడ్డంకులు ఎదురైతే ఎంత త్యాగానికైనా ఏ పోరాటానికైనా వెనుకడుగు వేసేది లేదని తెలియజేస్తున్నాము.అన్ని రాజకీయ పార్టీలు మరియు కులమతాలకు అతీతంగా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలిపిస్తున్నాము

# మెదక్ ఆర్టీసీ డిపోలో అవుట్ సోర్సింగ్ పద్ధతిన డ్రైవర్ ఉద్యోగుల నియామకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి.

**ఆర్టీసీ డిపో మేనేజర్ పరమేశ్వరి తెలిపారు.**




**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మెదక్ డిపోలో అవుట్ సోర్సింగ్ పద్ధతిన డ్రైవర్ ఉద్యోగుల నియమానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నారు. సొంత ఊరిలోనే ప్రభుత్వ రవాణా సంస్థలో పనిచేసే మంచి అవకాశం కల్పిస్తున్నారు.దరఖాస్తుల కోసం పదవ తరగతి ఒరిజినల్ మెమో,ఆధార్ అండ్ పాన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం 2 పాస్పోర్టు సైజ్ ఫోటోలు మరియు హెవీ లైసెన్స్ 18 నెలలు పూర్తి అయిన వారు ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ తో ఆఫీస్ టైమింగ్ లో డిఎం కార్యాలయంలో సంప్రదించాలని డిపో మేనేజర్ పరమేశ్వరి మేడం గారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒరిజినల్ పత్రాలు మరియు రెండు సెట్లు జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 7660946864,9494825746 సంప్రదించాలని సూచించారు.

# వంగిపోయిన విద్యుత్ స్తంభం.. పట్టించుకునే నాథుడెవరు?

**ఐదేళ్లుగా ఇదే పరిస్థితి.. గ్రామపంచాయతీ, గ్రామసభల్లో పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం**



**పోతంగల్, సెప్టెంబర్ 22 (జనసంఘర్షణ):**

పోతంగల్ గ్రామ పాత పతంగళ్లలోని రెండో వార్డులో విద్యుత్ స్తంభం ఒకవైపు వంగిపోయి ప్రమాదకరంగా మారింది. గత ఐదేళ్లుగా స్తంభం ఇదే పరిస్థితిలో ఉందని స్థానికులు తెలిపారు. వీచే గాలులకు స్తంభం విరిగిపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీలో, గ్రామసభల్లో ఫిర్యాదు చేయడంతో పాటు తీర్మానాలు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు పేర్కొన్నారు. పలువురు సర్పంచులు వచ్చి వెళ్లినా వంగిపోయిన విద్యుత్ స్తంభం సమస్య మాత్రం అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుత సర్పంచ్ అయినా స్పందించాలి

ప్రస్తుతం ఉన్న సర్పంచ్ ఈ సమస్యపై దృష్టి సారించి, ప్రమాదకరంగా వంగిపోయిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి, దాని స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని రెండో వార్డు ప్రజలు కోరుతున్నారు.“ఐదేళ్లుగా ఇదే పరిస్థితి ఉంది. గ్రామపంచాయతీలో, గ్రామసభలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు. కనీసం ఇప్పుడైనా సర్పంచ్ గారు స్పందించి వంగిపోయిన స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేయిస్తారన్న నమ్మకంతో ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాం” అని స్థానికులు పేర్కొన్నారు.

# న్నతి విద్య క్రమశిక్షణ నేర్పిస్తున్న అంగన్వాడీ టీచర్

**అంగన్వాడీ టీచర్ ఇరప పుష్ప**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, సెప్టెంబర్ 22(జనసంఘర్షణ):**



ఉప్పరిగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన సర్పంచ్ సోయం నాగలక్ష్మి, ఊప్పరీగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి స్కూల్, పిల్లలకు సర్పంచ్ సోయం నాగలక్ష్మి నోట్ బుక్కులు, పెన్సిల్లు, పలకలు బలపాలు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సోయం నాగలక్ష్మి, మాట్లాడుతూ, పంచాయతీ పరిధిలో చిన్నపిల్లలు ఇప్పటినుండే విద్యాపట్ల ఆకర్షితులై ఉండాలి అని,వారికి చదువుతో పాటు క్రమశిక్షణ చాలా అవసరమని, తల్లితండ్రులు కూడా పిల్లలు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరేలా కృషిచేయాలి అని తెలిపారు.

# సత్యనారాయణ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.





**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**

మెదక్ మండలం మక్తభూపతిపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుసంగి.సత్యనారాయణ గౌడ్ అమ్మమ్మ కుసంగి సత్యమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈవిషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం మక్తభూపతిపూర్ గ్రామానికి చేరుకుని సత్యనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.సత్యమ్మ మృతికి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు అంజ గౌడ్, మాజీ ఎంపీపీ కిష్టయ్య,మాజీ వైస్ మార్గం.ఎంపీపీ ఆంజనేయులు, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు,మాజీ సర్పంచులు చెవిటి.అశోక్,గొల్ల గట్టయ్య,మాజీ ఎంపీటీసీ మాదిగుంట యాదగిరి, ఉపసర్పంచ్ బండమీది దుర్గయ్య, నాయకులు ముష్టి పెద్ద గంగయ్య, గొల్ల రాంలు, ఆకుల.కిషన్, గుమ్మల. బాలయ్య, బండమీది బాలరాజ్, సోషల్ మీడియా ఇంచార్జి ఎంబీపూర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సిద్ధం.





**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**

ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా మెదక్ ,సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు అల్పాహారం అందించే సెంట్రాలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు.మంగళవారం మెదక్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ ప్రభుత్వం హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రలైడు కిచెన్ ను పరిశీలించారు.కిచన్ సామాగ్రి, కిచెన్ యంత్రాలను పరిశీలించారు.కిచన్ యంత్రాల సామాగ్రి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ త్వరలో జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి,ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయిందన్నారు.ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వర్తిస్తుందని, దీని ద్వారా పాఠశాలలో నాణ్యమైన చదువు తో పాటు పౌష్టికమైన అల్పహారం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు.మెదక్ జిల్లా వ్యాప్తంగా 395 పాఠశాలలోని,30 వేల మంది విద్యార్థులకు వర్తిస్తుందన్నారు.ఈ పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని,త ద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ వో రాజు, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు,మెదక్ కిచెన్ ప్లాంట్ మేనేజర్ పునీత్ త్రిపాఠి,హెచ్ కె ఎం ట్రస్ట్ ఆర్గనైజర్ వీర ,డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ నవీన్ ,జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం బ్రేక్ ఫాస్ట్ ఇన్చార్జ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# భూ భారతి రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి.





**కొమటూర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆర్డీవో రమాదేవి.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి**

**సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**

భూ భారతి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అధికారులను ఆదేశించారు.మంగళవారం మెదక్ మండలంలోని కొమటూర్ గ్రామంలో భూ భారతి రీ-సర్వే పనులను ఆర్డీవో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియ, ఫీల్డ్ విజిట్ పనులనుపరిశీలించారు.రీ-సర్వేలో భాగంగా భూముల హద్దులను క్షేత్రస్థాయిలో గుర్తించే ప్రక్రియను పరిశీలించి, సంబంధిత వివరాలను అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పక్కాగా నిర్వహించాలని ఆర్డీవో సూచించారు. భూముల హద్దుల గుర్తింపు సమయంలో సంబంధిత రైతులు,భూ యజమానుల సమక్షంలో వివరాలను పరిశీలించి, అవసరమైన చోట సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.రీ-సర్వే పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో సర్వే బృందాలు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే ద్వారా భూముల హద్దులు, రికార్డుల వివరాలు సక్రమంగా నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా రీ-సర్వేకు సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆర్డీవో సూచించారు.

# రెడ్డిపేటలో విజిలెన్స్ దాడులు.. 275 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

**రైస్ మిల్‌లో ఆకస్మిక తనిఖీలు.. బియ్యంతో ఉన్న లారీని స్వాధీనం చేసుకున్న అధికారులు**

**కామారెడ్డి, సెప్టెంబర్ 22(జనసంఘర్షణ):**



రామారెడ్డి మండలం రెడ్డిపేటలో సోమవారం మధ్యాహ్నం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు రెడ్డిపేటలోని ఓ రైస్ మిల్‌పై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో సుమారు 275 క్వింటాళ్ల అక్రమ పీడీఎస్ బియ్యం ఉన్న లారీని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. బియ్యంతో ఉన్న లారీని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపునకు సంబంధించి అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కాగా, అక్కడికి వెళ్లిన మీడియా ప్రతినిధులతో అధికారులు మాట్లాడుతూ పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

ఉమ్మడి మండలాల్లోనూ తనిఖీలు చేపట్టాలని డిమాండ్ రెడ్డిపేటలో విజిలెన్స్ దాడులు, పీడీఎస్ బియ్యం పట్టివేత నేపథ్యంలో బాన్సువాడ నియోజకవర్గంలోని ఉమ్మడి మండలాల్లో కూడా పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుపై దృష్టి సారించాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కొందరు రైస్ మిల్ యజమానుల మధ్య ఈ విషయంపై గుసగుసలు వినిపిస్తున్నాయని స్థానికంగా చర్చ జరుగుతోంది. పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుపై అధికారులు సమగ్రంగా దృష్టి సారించి, అవసరమైన చోట్ల తనిఖీలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. ఈ అంశంపై సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నట్లు స్థానికంగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# శ్రీ హనుమాన్ నవయుగ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**ముఖ్యఅతిథిగా హాజరైన కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్.. బీఆర్ఎస్ నేత తెల్ల రవికి ఘన సన్మానం**

**కోటగిరి, సెప్టెంబర్ 22 (జనసంఘర్షణ):**

కోటగిరి మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ నవయుగ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ యాదవ్‌ను, యంగ్ డైనమిక్ యువ నాయకుడు, బీఆర్ఎస్ అధినేత తెల్ల రవిని యువసేన ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.విఘ్నేశ్వరుడి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను మొదటి రోజు నుంచి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, ఐదు రోజులు, తొమ్మిది రోజులు, చివరగా 11 రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై శ్రీనివాస్ యాదవ్ సూచించారు. ఆటపాటలు, కోలాటాలు, భజనలు, దాండియాలతో పండుగ వాతావరణాన్ని నెలకొల్పుతూ, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు, యువత, భక్తులు పోలీసులకు సహకరించాలని ఎస్సై శ్రీనివాస్ యాదవ్ కోరారు.

# మోటకొండూర్ లో మూడు ముక్కల కాంగ్రెస్ పార్టీ: బొట్లయాదయ్య





**బలనిరూపణలో విఫలమయ్యారని బీఆర్ఎస్ నేతల ఆరోపణ**

**మోటకొండూర్, సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ):**

మంగళవారం మోటకొండూర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కర్రె వెంకయ్య మాట్లాడుతూ.. ఇటీవల హరీశ్‌రావు హాజరైన బీఆర్ఎస్ సమావేశానికి ప్రజల నుంచి వచ్చిన స్పందన, కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడం చూసి కాంగ్రెస్ నాయకులు ఆందోళనకు గురవుతున్నారని విమర్శించారు.మోటకొండూర్ మండల ఏర్పాటు, ఎంఆర్ఓ, ఎండీఓ కార్యాలయాలతో పాటు వివిధ ప్రభుత్వ భవనాల మంజూరులో మాజీ ఎమ్మెల్యే సునీతా మహేందర్‌రెడ్డి కృషి ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో హరీశ్‌రావు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. హరీశ్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై అనవసర విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆలేరు నియోజకవర్గంతో పాటు మోటకొండూర్ మండలంలో 24 గంటల విద్యుత్, వైద్య సదుపాయాల విస్తరణ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని వెంకయ్య తెలిపారు. ప్రస్తుత ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు స్వార్థ ప్రయోజనాల కోసం భూకబ్జాలు, మట్టి, ఇసుక దందాలకు పాల్పడుతున్నారంటూ వెంకయ్య ఆరోపించారు. ఈ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను పరిశీలించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై జీవోలతో సహా సైదాపురంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. అనంతరం మోటకొండూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బొట్ల యాదయ్య మాట్లాడుతూ.. మోటకొండూర్‌లో మూడు కాంగ్రెస్‌ల పాలన కొనసాగుతోందని విమర్శించారు. కురుమ కాంగ్రెస్, ఇందిరా కాంగ్రెస్, ఒరిజినల్ కాంగ్రెస్‌గా కాంగ్రెస్ నాయకులే మూడు వర్గాలుగా విడిపోయారని ఆరోపించారు. సొంత పార్టీలోనే మూడు రకాలుగా ఏర్పడిన పరిస్థితిపై కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎదురవుతున్న విద్యుత్ కోతలపై బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. స్థానిక మండల పార్టీ నాయకులను పక్కనపెట్టి ఇతర మండలాలకు చెందిన పార్టీ నాయకుల మద్దతుతో విలేకరుల సమావేశం నిర్వహించడం చూస్తుంటే.. స్థానికంగా బలాన్ని నిరూపించుకోవడంలో కాంగ్రెస్ నాయకులు విఫలమయ్యారని విమర్శించారు. మోటకొండూర్ మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించామని యాదయ్య తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన జీవో నంబర్ కూడా తెలియని వారు దాని నిర్మాణం, అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మోటకొండూర్ మండలానికి జరిగిన అభివృద్ధిపై పూర్తి ఆధారాలతో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అక్రమాలకు పాల్పడితే రానున్న రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భైరోజు వెంకటాచారి, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, నాయకులు పన్నాల అంజిరెడ్డి, ఎగిడి కృష్ణ, బురాన్, ఎర్ర మల్లేష్, భూమండ్ల యాదయ్య, బాల్ద లింగం, బుగ్గ నాగరాజు, బోట్ల మహేష్, ఏకు చంద్రారెడ్డి, గాజుల దామోదర్, మల్గా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రాములు కుటుంబాన్ని పరామర్శించిన కంఠారెడ్డి.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం రాజీపేట్ గ్రామ మాజీ సర్పంచ్ లంబడి రాములు తల్లి మృతిచెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మంగళవారం రాజీపేట్ తండాలోని రాములు నివాసానికి వెళ్లారు. కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కంఠారెడ్డి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, సర్పంచ్ అందె కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సాయ గౌడ్, చెన్నగౌడ్, కిషన్ నాయక్, నాయకులు గంజి నవీన్, స్వామి నాయక్, రామారావు, సంతోష్ గౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్, అశోక్, కిషన్, గోపాల్, నల్ల పోచయ్య, సిద్ధగౌడ్, బలరాం, శంకర్, కుక్కల రాములు, రవి, యేష గౌడ్, బుచ్చగౌడ్, అనూక్, స్వామి తదితరులు ఉన్నారు.

## రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతు ఐడీ పొందండి.

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**



రైతులు తప్పనిసరిగా రైతు నమోదు చేసుకొని,రైతు ఐడీ ని పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రైతు నమోదు చేసుకున్న రైతులు కింది లింక్‌ను https://tlfr.agristack.gov.in/farmer-registry-tl/#/checkEnrolmentStatus ఓపెన్ చేసి,తమ ఆధార్ నంబర్ నమోదు చేయాలని తెలిపారు. ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటిపి నమోదు చేసిన అనంతరం తమ రైతులు ఐడి నంబర్‌ను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.సెప్టెంబర్ 30 నాటికి 100 శాతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి కావాలన్నారు.రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నిరుపేద కుటుంబలకు ఆర్థిక సహాయం అందిచిన పిప్పరి రవీందర్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**



ఇటీవల మెదక్ జిల్లాలోని చిన్న శంకరంపేట మండలం దరిపల్లి గ్రామంలో లక్ష్మీ అనే మహిళ అనారోగ్యంతో మరణించడం వల్ల,ఆమె కూతురు,ఇద్దరు చిన్న పిల్లలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని చూసి,చలించిన హృదయ నేత పిప్పరి రవీందర్ గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి ఫోన్ చేసి,మంగళవారం రోజున గ్రామానికి వెళ్లి బీద కుటుంబానికి ఆసరాగా ఒక నెల రోజులకు సరిపడా కిరాణా సామాను బియ్యము,బట్టలు, 3 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ సంఘటన మీడియా ద్వారా తెలుసుకొని వల్ల కుటుంబలను కలిసి ధైర్యం ఇచ్చానని చెప్పారు.ఈ సంఘటన చాలా బాధాకరమని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ నెల రోజులపాటు మన ప్రియతమ ప్రధాని మహానుభావులు నరేంద్ర మోడీజీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటున్న తరుణంలో,నేను ఈ సహాయాన్ని ఆ నిరుపేద కుటుంబం కుటుంబానికి అందజేస్తూ,మౌదీ మన అందరి ఆయుష్షును పోసుకొని, నిండు నూరేళ్లు చల్లగా, ఆరోగ్యంగా జీవించి, మన భారతదేశాన్ని పరిపాలించాలని ప్రార్థించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన.

**రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పరిధిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమానికి ముఖ్యఅతిగా విచ్చేసిన మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణపయ్య ఆశలు ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఆర్యవైశ్య సభ్యులు శాలువాతో సత్కరించి విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## మహాదేవి యూత్ గణనాథుని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పరిధిలో మహాదేవి యూత్ గణనాథుని దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించిన రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మహాదేవి యూత్ సభ్యులు విరాట్ పోచమ్మల భాను బాలాజీ నరేష్ కాలనీ వాసులు ప్రజలు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



## నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 572 మంది బైండోవర్

**వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుల ముందస్తు చర్యలు**

**నిజామాబాద్/, సెప్టెంబర్ 22 /:(జనసంఘర్షణ)**



వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఇందులో భాగంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వారిని ముందస్తుగా గుర్తించి, జిల్లా వ్యాప్తంగా 572 మందిని బైండోవర్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు అవసరమైన ముందస్తు చర్యలను పోలీసులు చేపట్టినట్లు పేర్కొన్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించినట్లు సీపీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని పోలీస్ శాఖ సూచించినట్లు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి సొంతింటి కల సాకారం

**ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్ అరిగే ధర్మతేజ**

**బీర్కూర్, సెప్టెంబర్ 22 (జనసంఘర్షణ):**



ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరడంతో ఓ నిరుపేద కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బీర్కూర్ గ్రామానికి చెందిన మొడ పార్వతి--మొడ రాములు దంపతులు నిర్మించుకున్న నూతన గృహాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ప్రారంభించారు. గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ధర్మతేజ నూతన ఇంటిని లాంఛనంగా ప్రారంభించి, పార్వతి--రాములు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా గ్రామపంచాయతీ తరఫున కృషి చేస్తున్నామని తెలిపారు. నూతన గృహంలో పార్వతి--రాములు దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని సర్పంచ్ ధర్మతేజ ఆకాంక్షించారు. ఇన్నాళ్లు అద్దె ఇళ్లలో, పలు ఇబ్బందులతో జీవించిన తమకు సొంత ఇల్లు లభించడం ఎంతో ఆనందంగా ఉందని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తెలిపారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సహకరించిన ప్రభుత్వం, అధికారులకు, గ్రామపంచాయతీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గంగారం, స్థానిక నాయకులు యామ రాములు, కుమ్మరి సాయిలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా పరిపాలన మర్చిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

**దొడ్డి తాతారావు మండల బీ ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్.**

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, సెప్టెంబర్ 22(జనసంఘర్షణ):**



ప్రజా పరిపాలన మర్చిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం అని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు వదిలేసి కాలయాపన చేస్తూంది లక్షల రూపాయలు ఖర్చు చేసి అసెంబ్లీ సమావేశాలు ప్రజలకు ఉపయోగపడలేదు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత గొడవలతో ప్రతిపక్ష పార్టీల వ్యక్తి గత గొడవలతో ప్రజలను పక్క దారి పట్టిస్తు కాలక్షేపం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు పట్టించుకొనే నాధుడే లేడు రైతులు నీళు లేక కరెంటు లేక వర్షాలు లేక యాప్ ల వలన ఎరువులు లేక మానసికంగా బాధ పడుతున్నారు, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక జాబ్ క్యాలెండర్ యూత్ డిక్లరేషన్ నిరుద్యోగ బృతి లేక నిరాశ నిస్పృలతో పక్క దారి పడుతున్నారు, 60 సంవత్సరాలు నిండిన వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు పెన్షన్లు లేక కాగితాలు పెట్టి పెట్టి అలసిపోయారు, దళితులు గిరిజనులు బిసిలు ఈ ప్రభుత్వం లో ఏ న్యాయం జరగదని దళిత బంధు గురించి బిసి బంధు గురించి పోడు భూముల గురించి మర్చిపోయరు ఉద్యోగుల డిఎ లు పిఆర్సి లేదు రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స లేవు వర్షాలు కురవాలంటే మొక్కలు నాటాలి హరిత హారం కార్యక్రమం మర్చిపోయరు, ప్రజలకు ఏమి లాభం చేయకపోగ నష్టం చేస్తున్నారు పాల్ టెక్నికల్ విద్యార్థులకు 97 జిఒ ద్వారా నష్టం ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా వేలలో బకాయిలు ఉండటం వలన నష్టం ఆటో డ్రైవర్ 12 వేలు మర్చిపోయరు రైతు భీమా కళ్యాణ్ లక్ష్మి షాదిముబారాక్ కెటిఆర్ కిట్టు పథకాలు అపేసారు, ఈ విధంగా ప్రజలకు నష్టం జరుగుతుంది. ఇప్పుటికైన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని లేకపోతే బిఆర్ఎస్ ప్రజల పక్షాన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## కేసులను సకాలంలో పూర్తి చేయాలి.

**హవేలీఘనపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీడి.వి. శ్రీనివాస రావు.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**


కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం హవేలీఘనపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసుల వివరాలు,దర్యాప్తు పురోగతి,పెండింగ్ కేసులు, రికార్డులను పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ అప్లికేషన్లలో డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేసి అప్‌డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. నిమజ్జన మార్గాలు, ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట డియస్పి ప్రసన్న కుమార్, సీఐలు సందీప్ రెడ్డి,కృష్ణ మూర్తి, ఎసై సత్యనారాయణ సిబ్బంది ఉన్నారు.




# చిన్నారుల మృతి విషయంలో డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం కన్నా మంత్రి నిర్లక్ష్యమే బాధించింది

**ఆదిలాబాద్ రిమ్స్ ఘటన మానవ తప్పిదమేనని ఆరోపణ.. బాధిత కుటుంబాలకు రూ.50 వేల చొప్పున సాయం చేస్తామని వెల్లడి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (జనసంఘర్షణ):**



ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చిన్నారుల మృతి ఘటనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం కంటే ఆరోగ్యశాఖ మంత్రి వ్యవహరించిన తీరు మరింత బాధ కలిగించిందని ఆమె ఆరోపించారు. ఆదిలాబాద్ రిమ్స్‌లోని శిశు సంరక్షణ విభాగంలో ఏసీ యూనిట్‌కు సంబంధించిన ప్రమాదం చోటుచేసుకోవడం మానవ తప్పిదమేనని కవిత పేర్కొన్నారు. ఘటన సమయంలో తల్లిదండ్రులే తమ పిల్లలను కాపాడుకునేందుకు ప్రయత్నించారని, దురదృష్టవశాత్తు ముగ్గురు చిన్నారులు మృతి చెందారని తెలిపారు. ఏసీల నిర్వహణ సరిగా లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని చెబుతున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు.

బాధిత కుటుంబాలకు సాయం చేయాలి ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం బాధిత కుటుంబాలకు కనీస ఆర్థిక సాయం అందిస్తుందని భావిస్తామని కవిత అన్నారు. అయితే బాధితులకు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా సాయం అందలేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రధానంగా పేద కుటుంబాలే వస్తారని, మృతి చెందిన చిన్నారుల్లో ఇద్దరు మైనార్టీ కుటుంబాలకు, ఒకరు ఆదివాసీ కుటుంబానికి చెందినవారని పేర్కొన్నారు. కనీసం అంత్యక్రియల నిర్వహణకు కూడా బాధిత కుటుంబాలకు సాయం అందించలేదని కవిత అన్నారు. తమ పార్టీ తరఫున మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు. మంత్రి పర్యటనపై కవిత విమర్శలు ఆరోగ్యశాఖ మంత్రి ఘటన స్థలానికి వచ్చినప్పటికీ బాధిత కుటుంబాలకు తగిన భరోసా ఇవ్వలేదని కవిత ఆరోపించారు. మంత్రి పర్యటన కేవలం ఫోటోలు దిగేందుకే పరిమితమైందని విమర్శించారు. ఘటనపై సమగ్ర సమీక్ష నిర్వహించలేదని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలు, వైద్య పరికరాల నిర్వహణ, మౌలిక వసతులపై ముఖ్యమంత్రి సమగ్ర ఆడిట్ నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎంజీఎం ఆసుపత్రిలో సీలింగ్ కూలిన ఘటనతో పాటు పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరికరాల నిర్వహణపై కూడా దృష్టి పెట్టాలని కోరారు.

రేపు ఆదిలాబాద్‌కు వెళ్లనున్న కవిత ఆదిలాబాద్ రిమ్స్ ఘటనపై తాము తీవ్రంగా స్పందిస్తున్నామని, ఆరోగ్య రంగం తమ ప్రాధాన్యాల్లో ఒకటని కవిత తెలిపారు. రేపు ఆదిలాబాద్‌కు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శిస్తామని చెప్పారు. వారి బాధల్లో భాగస్వాములమై, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలతో కలిసి పోరాడతామని వెల్లడించారు. ఇదిలా ఉండగా, రిమ్స్‌లో జరిగిన ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్లు తాజా వార్తా నివేదికలు వెల్లడించాయి. ప్రమాదానికి గల కారణాలు, భద్రతా లోపాలపై విచారణ కొనసాగుతోంది.

# రైతుల పొలాలలో నీటి గుంతలు.





- **ఉపాధి హామీ పథకంలో రైతు పొలాల్లో తీసిన నీటి గుంతలను పరిశీలన.**
- **రామాయంపేట ఎంపీడీవో సజీలుద్దీన్, ఏపీఎం శంకర్, టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి, పంచాయతీ సెక్రటరీ మమత, ఫీల్డ్ అసిస్టెంట్ సిద్ధ రాములు పాల్గొన్నారు.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ)**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామం లోని రైతుల పొలాలలో నీటి నిలువ కోసం నీటి గుంతలను చక్కగా తీస్తున్నట్లు రామాయంపేట ఎంపీడీవో సజీలుద్దీన్, ఏపీవో శంకర్, టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి, గ్రామపంచాయతీ సెక్రటరీ మమత, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సిద్ధ రాములు పాల్గొని కూలీలు తీస్తున్న నీటి గుంతలను పరిశీలించారు. ఇప్పటివరకు రెండు నీటి గుంతలు పూర్తికావస్తుందని తొనిగండ్ల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సిద్ధ రాములు తెలిపారు. మరో ఎనిమిది నీటి గుంతల ను తీయడం కోసం ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు తీసిన నీటి గుంతలు చాలా చక్కగా ఉన్నాయని రైతులను అధికారులు అభినందించారు. అన్ని గ్రామాలలో రైతులు వారి వారి కులాలలో నీటి గుంతలు తీసుకుంటే ఎంతో సౌకర్యంగా ఉంటుందని వర్షాలు పడగానే అందులో నీరు చేరి కొన్ని రోజులు పొలాల్లో నీరు ఆగే పరిస్థితి ఉంటుందని ముందు జాగ్రత్త గా ఈ నీటి గుంతలు తీయడం జరుగుతుందని అధికారులు రైతులకు తెలిపారు. మిగతా ఎనిమిది నీటి గుంతలను రైతులు వారి పొలాలలో ప్రారంభించాలని ఎంపీడీవో సజీలుద్దిన్ రైతులతో అన్నారు.

# అథ్లెటిక్స్‌లో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల సత్తా

**11 స్వర్ణాలు.. 10 రజతాలు.. 4 కాంస్య పతకాలు కైవసం**

**కామారెడ్డి, సెప్టెంబర్ 22 (జనసంఘర్షణ ):**

కామారెడ్డి జిల్లా మర్కల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. కామారెడ్డిలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కళాశాల విద్యార్థినులు 11 స్వర్ణ పతకాలు, 10 రజత పతకాలు, 4 కాంస్య పతకాలు సాధించి సత్తా చాటారు. స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థినులు సి.హెచ్. వైష్ణవి అండర్-20 డిస్కస్ త్రోలో, ఎస్. దివ్య 800 మీటర్ల పరుగులో, ఎం. మహేశ్వరి అండర్-18 జావెలిన్ త్రోలో, ఎం. వెన్నెల 400 మీటర్ల పరుగులో, బి. నవ్యశ్రీ అండర్-20 జావెలిన్ త్రోలో, బి. ప్రహర్ష అండర్-20 400 మీటర్ల పరుగులో, జె. కీర్తన డిస్కస్ త్రోలో, కే. దివ్య అండర్-20 100 మీటర్ల పరుగులో, జి. అర్చన అండర్-20 800 మీటర్ల పరుగులో, పి. ఛాయా 100 మీటర్ల పరుగులో, ఓ. శిరీష అండర్-18 షాట్‌పుట్‌లో స్వర్ణ పతకాలు సాధించారు. రజత పతకాలు సాధించిన విద్యార్థినులు ఎం. సవిత అండర్-20 డిస్కస్ త్రోలో, ఆర్. ప్రీతి అండర్-20 100 మీటర్ల పరుగులో, ఈ. రాజశ్రీ అండర్-20 800 మీటర్ల పరుగులో, పి. రుతిక 400 మీటర్ల పరుగులో, బి. అర్చన అండర్-18 100 మీటర్ల పరుగులో, ఆర్. రాసాజ్ఞ అండర్-20 షాట్‌పుట్‌లో, సి.హెచ్. శిరీష అండర్-20 400 మీటర్ల పరుగులో, మనుష బాయి అండర్-20 400 మీటర్ల పరుగులో, ఎం. అమృత జావెలిన్ త్రోలో, కే. స్వప్న అండర్-20 జావెలిన్ త్రోలో రజత పతకాలు సాధించారు. కాంస్య పతకాలు టి. భవాని అండర్-20 800 మీటర్ల పరుగులో, ఎన్. స్పందన అండర్-20 100 మీటర్ల పరుగులో, ఎం. గాయత్రి షాట్‌పుట్‌లో, జి. లావణ్య డిస్కస్ త్రోలో కాంస్య పతకాలు సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎం. అమృత, సి.హెచ్. వైష్ణవి, బి. నవ్యశ్రీ, ఎం. మహేశ్వరి, బి. ప్రహర్ష, జి. అర్చన, ఎం. వెన్నెల రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ విద్యార్థినులను అభినందించారు. పోటీల్లో చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, ఫిజికల్ డైరెక్టర్ రమాదేవితో పాటు అధ్యాపక బృందం అభినందించింది. కళాశాల విద్యార్థినులు జిల్లా స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల కళాశాల వర్గాల్లో హర్షం వ్యక్తమైంది.



# పార్వతీపుత్ర గణేష్ మండలి వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు





**ముఖ్య అతిథిగా హాజరైన కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్**

**కోటగిరి, సెప్టెంబర్ 22 (జనసంఘర్షణ):**

కోటగిరి మండల కేంద్రంలోని పార్వతీపుత్ర గణేష్ మండలి వద్ద గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ హాజరై విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, సంతోషంగా జీవించాలని, పాడిపంటలతో గ్రామాలు కళకళలాడాలని ఆకాంక్షించారు. గణేష్ మండలి వద్ద భజనలు, కీర్తనలు, చిన్నారుల నాటకాలతో సందడి నెలకొంది. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలతో మండలి ప్రాంగణంలో పండుగ వాతావరణం కనిపించింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అనుమతి 8వ తరగతి వరకు.. నిర్వహణ 10వ తరగతి వరకు





**నస్రుల్లాబాద్ అభి పాఠశాలపై బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం ధర్నా.. పాఠశాలను సీజ్ చేసిన అధికారులు**

**బాన్సువాడ ప్రతినిధి, నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 22 (జనసంఘర్షణ):**

నస్రుల్లాబాద్‌లోని అభి పాఠశాలలో ప్రభుత్వ అనుమతులు 8వ తరగతి వరకు మాత్రమే ఉండగా, 9, 10వ తరగతులు నిర్వహిస్తున్నారంటూ బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఉన్నత తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న మండల విద్యాశాఖ అధికారి చందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, జీపీఓ దౌలయ్య పాఠశాలకు చేరుకుని తనిఖీ చేపట్టారు. తనిఖీలో 9, 10వ తరగతులు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు పాఠశాలను సీజ్ చేశారు. ప్రభుత్వ అనుమతి 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు మాత్రమే ఉన్నప్పటికీ 9, 10వ తరగతులను నిర్వహిస్తున్నట్లు తనిఖీలో వెల్లడైందని ఎంఈఓ చందర్ తెలిపారు. పాఠశాల నిర్వాహకుడిపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడంతో పాటు పోలీస్ కేసు నమోదు చేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. దీంతో రెండు గంటలపాటు కొనసాగిన ధర్నా అనంతరం అధికారులు చర్యలు తీసుకోవడంతో ఆందోళన విరమించారు.

# వినాయక నిమజ్జనం సందర్భంగా ముందస్తు బైండోవర్ చర్యలు

**"పోలీస్ కమీషనర్ వెల్లడి"**

**జిల్లా వ్యాప్తంగా 572 మంది బైండొవర్**

**నిజామాబాద్ సిటీ. సెప్టెంబర్ 22 ( జన సంఘర్షణ )**

వినాయక నిమజ్జనం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆదేశాల మేరకు , శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందస్తుగా గుర్తించి , పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సంబంధిత మండల రెవెన్యూ అధికారులు (తహసీల్దార్లు/వీ=హాలు) ఎదుట హాజరుపరిచి, చట్టపరమైన నిబంధనల ప్రకారం బైండోవర్ చర్యలు చేపట్టారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి గొడవలు , ఘర్షణలు , అల్లర్లు లేదా ఇతర అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్లు, సున్నితమైన ప్రాంతాలు మరియు రద్దీ ప్రదేశాల్లో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అలాగే నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, క్రమశిక్షణతో, పరస్పర సహకారంతో వ్యవహరించాలని పోలీసులు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటుందని, వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, సూచించారు. నిజామాబాదు డివిజన్ వ్యాప్తంగా 280 మంది బైండోవర్ ఆర్మూర్ డివిజన్ వ్యాప్తంగా 175 మంది బైండోవర్ బోధన్ డివిజన్ వ్యాప్తంగా 117 మంది బైండోవర్



## మత్తు పదార్థాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

**సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశం**

**కామారెడ్డి, సెప్టెంబర్ 22 (జనసంఘర్షణ):**



జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి మత్తు పదార్థాల నిర్మూలన కమిటీ నెలవారీ సమావేశంలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, తనిఖీలు, దాడులు, ప్రజలు, విద్యార్థులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై సమీక్షించారు. అక్రమ రవాణా, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ తనిఖీలు, దాడులు కొనసాగించాలని, అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థులను పరిమితికి మించి తరలించే వాహనాలపై రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందించేందుకు డీ-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణ ఒక్క శాఖ బాధ్యత కాదని, పోలీస్, ఎక్సైజ్, రవాణా, విద్య, మహిళా--శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, అటవీ శాఖ అధికారి నీరజ్, ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ శాఖకు జాతీయస్థాయి అవార్డు

**హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (జన సంఘర్షణ):**



మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్రం నిర్దేశించిన ఏడు కీలక ప్రమాణాల్లో 80 శాతానికి పైగా స్కోర్ సాధించి ఉత్తమ పనితీరు కనబరిచినందుకు తెలంగాణకు జాతీయస్థాయి అవార్డు దక్కింది. న్యూఢిల్లీలో నిర్వహించిన 3వ జాతీయ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ (ANTF) సదస్సు సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా తెలంగాణ తరఫున ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య పురస్కారాన్ని అందుకున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు తెలంగాణ పోలీసులు చేపడుతున్న చర్యలు, సమన్వయంతో కొనసాగిస్తున్న ఆపరేషన్లు, నిఘా వ్యవస్థకు ఈ జాతీయ గుర్తింపు లభించింది. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా పోలీస్ శాఖ చేస్తున్న కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది.

## గణేష్ నిమజ్జనానికి ట్రాఫిక్ డైవర్షన్

**సెప్టెంబర్ 24 నుంచి 26 వరకు నిజామాబాద్‌లో ఆంక్షలు.. సీపీ సాయి చైతన్య వెల్లడి**

**నిజామాబాద్, సెప్టెంబర్ 22 (జనసంఘర్షణ):**



గణేష్ నిమజ్జన శోభాయాత్రల నేపథ్యంలో నిజామాబాద్ పట్టణంలో సెప్టెంబర్ 24 ఉదయం 11 గంటల నుంచి సెప్టెంబర్ 26 ఉదయం 11 గంటల వరకు ట్రాఫిక్ డైవర్షన్లు అమల్లో ఉంటాయని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. హైదరాబాద్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ--వర్ని వైపుల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు నిర్దేశించిన బైపాస్ మార్గాల ద్వారా రైల్వే అండర్‌పాస్, ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ మీదుగా బస్టాండ్‌కు చేరుకోవాలని సూచించారు. భారీ వాహనాలు ఈ సమయంలో నగరంలోకి ప్రవేశించరాదని సీపీ స్పష్టం చేశారు. కంటేశ్వర్ రైల్వే అండర్‌పాస్ ఎత్తు 13 అడుగులు ఉన్నందున 13 అడుగుల లోపు ఉన్న గణేష్ విగ్రహాలు మాత్రమే అండర్‌పాస్ ద్వారా తీసుకెళ్లాలని సూచించారు. అంతకంటే ఎత్తైన విగ్రహాలను ప్రధాన శోభాయాత్ర రథం వెళ్లిన అనంతరం రైల్వే ఫ్లైఓవర్ మీదుగా తరలించాలని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను గమనించి పోలీసులకు సహకరిస్తూ తమ ప్రయాణాలను కొనసాగించాలని సీపీ సాయి చైతన్య విజ్ఞప్తి చేశారు.

## గిరిజన జిల్లాల పోలీస్ నియామకాల్లో రిజర్వేషన్‌పై సీఎం రేవంత్ రెడ్డి తో ప్రత్యేక సమావేశం

**గిరిజన యువతకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ.**

**భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22(జనసంఘర్షణ):**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనమల రేవంత్ రెడ్డి తో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి , మంత్రులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి , మంత్రి ధనసరి సీతక్క , వాకిటి శ్రీహరి , జూపల్లి కృష్ణారావు, అల్లూరి లక్ష్మణ్ కుమార్ , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , గిరిజన ఎమ్మెల్యేలతో కలిసి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో గిరిజన జిల్లాల్లో చేపడుతున్న పోలీస్ నియామకాల్లో రిజర్వేషన్‌కు సంబంధించిన సమస్యలపై ప్రత్యేకంగా చర్చించారు. గిరిజన ప్రాంతాలకు చెందిన యువతకు పోలీస్ ఉద్యోగ నియామకాల్లో న్యాయం జరిగేలా రిజర్వేషన్ అంశాన్ని పరిశీలించాలని గిరిజన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన ప్రాంతాల్లోని యువతకు ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రావడంతో పాటు, పోలీస్ నియామక ప్రక్రియలో వారికి న్యాయమైన అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి, దృష్టికి వివరించారు. ముఖ్యంగా గిరిజన యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్ సమస్యకు తగిన పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సానుకూలంగా స్పందించి, గిరిజన యువతీ యువకులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి ని రాష్ట్ర మంత్రివర్గం, గిరిజన ఎమ్మెల్యేలు శాలువాతో సత్కరించి సన్మానించారు.

